సాక్షి
తెలుగు దినపత్రిక

**Sunday, March 21st, 2010**

# జైన్ ఇంజనీరింగ్ కళాశాల ఘనత



జైన్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు

బెంగళూరు, న్యూస్‌లైన్ : అమెరికాలోని కాలిఫోర్ని యాలో జరిగిన ఏరో డిజైన్ 2010 పోటీల్లో ఇక్కడి శ్రీ భగవాన్ మహావీర్ జైన్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌కు బహుమతులు లభించాయి. డిజైన్ ఓరల్ ప్రెజెంటేషన్‌లో ప్రథమ, మైక్రో క్లాస్ ఫ్లైయింగ్‌లో తృతీయ బహుమతి లభించింది. భారతీయ జట్లలో ఈ కళాశాలకు మాత్రమే గౌరవం దక్కింది. ప్రపంచ వ్యాప్తంగా 44 జట్లు పాల్గొన్నాయి. అమెరికన్లు, యూరోపియన్ల నుంచి గట్టి పోటీ ఎదురైనా జైన్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి అందర్లో కంటే తామే ఉత్తములని నిరూపించారు.